చలన్నియు క్షణభంగురములంటారు ఇంకాము రేవేవో వెఱ్ఱివెఱ్ఱిసిద్ధాంతాలు చెపుతారు. కాని వారుమాత్రిమేపనినిగాని మానరుట.

ఇంకొకవిషయం — జత్తున్న విధవలకున్న స్వాతంత్రియముకూడా మనకుండ రాదుట. వాళ్ళుకళ్ళకు సులోచనములు, కాళ్ళకుజోళ్లు, చేతిలోగొడుగు మెడలో ముద్దిని సువస్తువులు వేసుకోవచ్చునట, జాకెట్లు జంపర్లు మొదలగు ముద్దినిసుబట్టలు ధరింపవచ్చునట, ఉద్యోగాలుచేయవచ్చునట, అవసరాన్నిబట్టి పురుషులకు షేక్ హేండ్‌కూడా యివ్వవచ్చునట. అట్టిహక్కులు మనకులేవుట. ఇట్టిహక్కులు మనకుకూడాయివ్వనైనాయివ్వవలెను. లేదా మనతోబాటు వారికినిరద్దుచేయవలెను.

మరొకయంశమేమన మనకేభావలో మరదులోయుండి మనోవర్తికూడా నివ్వక యేడిపిస్తూన్నారే. కాపురముండుటకిల్లయినా యివ్వరే. ఇక పుట్టింటివారి సంగతాలోచిద్దామంటె మనము శ్రీమంతులమైతే మనమొగుళ్ళు పోగానే మన ఆస్తులతో మనలను తమయిండ్లకు జేర్చుకొని మనలనుద్ధరించేలాగున నటించుచు సర్వముదిగమింగి మనతలలకు పేడరుద్దుతారు. ఇట్టిబాధలుసహిస్తున్నాము. ముందిట్టిబాధలు లేకుండా చేసుకోవాలి, ఈమార్పులతోబాటు పురుషులు మాయాజ్ఞానువర్తులైయుండాలి.

విచిత్రవీర్యుడు, చిత్రాంగదుడు చనిపోయినతరువాత వేదవ్యాసునివలన వారిభార్యలకు ధృతరాష్ట్రుడు పాండురాజు పుట్టలేదా? వేదవ్యాసులుధర్మశాస్త్రవేత్తగాడా? వారికివర్తించినమాట మనకేలవర్తించదు?

మనము రాళ్ళు సిలలము కాము. మనకు గూడావాంచలుండకపోవు. వాటికైమనము పునర్వివాహాలు చేసుకోవాలి. సీతాకాలములోమనము పడేఆపసోపాలా భగవంతునికే తెలియును. మన ముసలిపేదోద్రిహములు నసించడానికి మనము బహిరంగముగ బెంగాలీస్త్రీస్వేచ్ఛాజీవనముచేయాలి

ఈపరిస్థితులంబాగుగ నాలోచించియే కీ॥ శే॥ వీరేశలింగంపంతులు తాతగారు విడోమేరేజిసిష్టం అమలులోపెట్టడానికి తనశక్తినంతా ధారపోసినసంగతి మీకెల్లరకు విశదమేగదా! ఆయనసిద్ధాంతము మనకెల్లరకు నాచరణీయముఅని చెప్పి విరమించినది. కరతాళధ్వనులు గావించారందరు.

ప్రెసిడెంటువారిఅంత్యోపన్యాసము జరిగినతరువాత నందరును మంగళహారతిపాడిరి. సభముగిసినది.

రుద్రాక్షమాలలవారు, తులసిపూసలవారు మల్లుపంచలవారు, విభూదిపిండికట్లవారు, కాలిజోళ్ళవారు, కంటిఅద్దాలవారు, రిస్టువాచీలవారు, గుఱ్ఱపుసార్టులవారు, మోటారుకారులవారు, ఎవరియిండ్లకువారు వెడలిపోయిరి.

---

## సుశీల—విమల.

వి. ఎ. నరసింహంగారు, బి. ఎ.

రామారావు ప్లీడరీచేసి రెండులక్షలార్జించెను. ఏలూరులో రెండు స్వంతభవనాలున్నాయి. ఆయనకిద్దరే కుమార్తెలు. ఆయేడే యిద్దరూ స్కూలుఫయినలు పరీక్షలో ఫస్టుగా ప్యాసయేరు. రామారావుకి వార్ని పట్టభద్రిల్ని చేయాలని సంకల్పం. ఇంట్లో ముసలివారెవరూ లేకపోడంవల్ల ఆడపిల్లలు స్వేచ్ఛగా చదువుకున్నారు. ఇంకా పెళ్ళిళ్లు చేయాలని ఊహేనా

వారికి తట్టలేదు. పెద్దది సుశీల. పేరుకితగ్గ స్వభావం. చక్కనిచుక్క. మేలిమి ఆమెముందు తీసికట్టు. పిఱుదలువరకూ వ్రేలాడుజడ, ఆకురంగనయనాలు చూసి ప్రేమించని విద్యార్థి లేడు హైస్కూల్లో. పురాణాలన్నా శాస్త్రాలన్నా ఆమె కభిరుచి జాస్తి. అంతా పాతపంథా. పెద్దలయందు భక్తి ఆదరణ. రెండోది విమల కొంచం నవనాగరిక స్వభావం. రంగుకొంచెం చామనచాయ. చీకట్లోచూస్తే పరాకున విమలని సుశీలని సుశీలని విమలని తలిదండ్రులే భ్రమిస్తూ ఉండేవారు.

వేసవి సెలవు లిట్టేగడిచినయి. అమ్మాయిల్నిద్దర్నీ వెంటబెట్టుకొని మెయిలెక్కేడు రామారావు మద్రాసు క్వీనుమేరీ కాలేజీలో జేర్పించడానికి. రైలుబండిలో వీరిద్దరూ మీకేమవుతారండీ అని అడగనివారు లేరు. 'అత్తారెవ్వరండీ ఈపిల్లల్ని వీరిభర్తలేంజేస్తున్నారండీ' అని యింకా ఏవేవో ప్రశ్నల వర్షం కురిపిస్తూనే వచ్చేరు రామారావుమీద రైల్లో. ఎలాగయితేనేం మద్రాసుజేరింది రైలుబండి,

సుశీల, విమల క్వీనుమేరీ కాలేజీలో ఫస్టియర్లో జాయినయేరు. తండ్రివాళ్ళని మేనమామగారింట్లోనే వుంచేడు. హాస్టల్లోవుంటే ఆరోగ్యం చెడుతుందని.

2

ఇలాగడుస్తున్నయి రోజులు. పెండ్లిసంబంధాలుతండోపతండాలుగా వస్తునయి. మేనమామ రంగారావు హైకోర్టులో పేరుబడ్డ వకీలు. నెలకి అధమం ఆఱువేలుదాకా కళ్లచూస్తాడు. ఆయనికి ఒక్కడే కొడుకు. ప్రెసిడెన్సీకాలేజీలో ఆనర్సు చదూతున్నాడు. ఆయన కారులో పిల్లలు ముగ్గుర్నీ తీసుకెళ్ళి వారివారి కాలేజీలకి దిగపెట్టితాను కోర్టుకి పోతూవుంటాడు. ఆయనకొడుకు సుందరరావు అందమైనవాడు. కొంచెం పొడగరి. సుశీలకన్న రెండేళ్లుపెద్ద. సుందరానికి పెళ్ళీడొచ్చింది. సుశీల అన్నివిధాల నచ్చింది పెళ్లాడాలని అతనికి. తండ్రికూడా యిష్టమే. కాని రామారావుగారు పెళ్లి తలపెట్టకపోవటంచేత తన తండ్రి పెండ్లికి తొందరపడ్డంచేత తనకి సుశీల భార్యకాదేమో అని బెంగెట్టుకున్నాడు సుందరం. ఇంట్లో బావాఅని సుశీల పిలిచినపుడు, సుందరానికి పట్టలేని ఆనందం. విమల చదువుగోడవ నోట్సు రాసుకోవడం, పౌడరద్దుకోడం, ఇవన్నీఅయేటప్పటికి స్కూలుటయిము. సాధారణంగా సుందరంతోమాట్లాడదు ఎప్పుడేనా అవసరం వస్తేనే గాని. సాయంత్రం బీచికిరమ్మంటే నేనురాను మీరుపొండంటుంది పరేఅని వాళ్ళువెళ్ళిపోయేవారు. కోర్టునుంచి మేనమామవచ్చి 'విమలా నువ్వేమి ఉండిపోయేవంటే' హోమ్ వర్కుందనో, ఏ ప్రాక్టికల్ రికార్డురాసుకోవాలనో ఉండిపోయేనని' అంటూండేది. 'నాతోరా' అనిఆయన రెండోకార్లో బీచికి తీసుకుపోయేవాడు. ఒక్కొక్కప్పుడు తనొక్కత్తీ బీచికిపోయేది.

3

ప్రేమకి అడ్డుఅనేదేమిలేదు. ఈప్రపంచంలో సుశీల ప్రణయస్వరూపిణి అందంఅప్సరాంగనలది. సుందరుడు నిజముగా పేరుకుతగ్గవాడు ధనవంతుడైననూ పాశ్చాత్య నాగరికత కలవాటుబడక నిరాడంబరముగా జీవించువాడు. అట్టిచో పాశ్చాత్యనాగరికత సేవగించు సుశీలయాతనిప్రేమించినదనుటలో యాశ్చర్యమేమి? ఆయులలపొంగు, ఆపూర్ణిమవెన్నెలజూచిన కొలందితమ హృదయములో నిమిడియున్న ప్రేమకరగి పైకి ప్రవహించుచుండెడిది. నిజముగా వారిప్రేమ

చూస్తూ సంతోషం కట్టజాలక సముద్రముప్పొంగిపోవుచుండెను. ఇంతలో కారుపై తండ్రి, విమలఆస్థలమునకేవచ్చిచేరిరి. తనకాబోవుమారునికి సుశీలపైగలయనురాగమెంతయో యాతడు కన్నుల పండువుగ గాంచెను. 'సుందరం' అని కేకవైచెను. గొంతుధ్వని యానవాలుపట్టి దగ్గఱకువచ్చిచేరెను. తోడనే తండ్రిగారొక జాబందిచ్చిరి. అందు పైవిలాసముబట్టి రామారావుగారి దస్తూరియని గ్రహించి 'సుశీలా' రా, మీనాన్నగారు ఉత్తరమువ్రాసిరి' అని సుశీలకిటువినిపింపదొడగెను.

'నాయనా, నీవు, సుశీలచక్కగా చదువుకొనుచు అన్యోన్యానురాగంబున సుఖులై యున్నట్లు నాకు తెలియుచున్నది. లోగడ మీతండ్రిగారు నీకు పెండ్లిసేయ తొందరపడుచున్నట్లు వింటిని నీకు మాసుశీలను పెండ్లిచేసికొనుట కిష్టమైనచో మీతండ్రిగారితో చెప్పుము.'

ఉత్తరము చదువుచూ సుందరంఅఖరివాక్యముపైకి సిగ్గుచే చదువలేకపోయెను. సుందరం తండ్రిగారి అంగీకారము బడసి వారునాడుపోస్టులో పెండ్లికిసిద్ధమని రాసిపడవేసెను.

3

... ... ...

సుశీలకు సుందరానికి పెండ్లిమహావైభవంతో జరిగిపోయింది. కొద్దిరోజుల్లోన్నే పరీక్షాఫలితాలువచ్చినయి. సుందరం ఆనర్సు ఫస్టుక్లాసులో వచ్చేడు. సుశీలయూనివర్సిటీకి ఫస్టుగాప్యాసయిందియింటరు.

... ... ...

విమల కింగ్లీషులో రెండుమార్కులు తక్కువవచ్చుటచే పార్టులోపోయింది.

లోపలద్వేషం, అసూయ సుశీలపైనిఎక్కువయింది. తండ్రిగారుకూడ పరీక్షపోవుటచే విమలని కొంచెం అనాదరణచేయడం మొదలెట్టేరు. సుశీల చదువుమానేసి భర్తతో కాపురంచేస్తోంది బందరులో. సుందరం అక్కడకాలేజీలో లెక్చరర్‌గా ప్రవేశించేడు. విమల సెప్టెంబరులో పూర్తిచేసింది ఇంటరు వేసంగికి చెన్నపట్నంలోనే వుంది. ఆనర్సుక్లాసులో జాయినయింది. తండ్రి ఎన్నిసార్లు అమ్మా నువ్వుచాలా అర్భకంపిల్లవి ఉద్యోగాలేంచెయ్యక్కరలేదు. నీభాగంలక్షరూపాయలు, మేడయిస్తాను హాయిగాఉండు! అని ఎన్నిజాబులువ్రాసినా లెక్కచెయ్యలేదు.

విమల క్లాసుమేటుజాన్. అతను విమల ఆనర్సులో ఫస్టుగా ప్యాసయేరు, చదువుకున్నరోజుల్లో గాఢంగా ప్రేమించుకున్నారు. అతడు నువ్వునామతంలోకి మారినగాని వివాహమాడుటకష్టం అన్నాడు. సరే అని, తలిదండ్రులకు తెలియకుండా రహస్యంగా పెళ్ళిచేసుకుంది. కొద్దిరోజుల్లో అతడు లండను ప్రయాణం అయేడు.

O.H.D.కిచదువుతానని. సరే, అని విమల తండ్రిగారింటికి చేరుకుంది. తండ్రిపెళ్ళిమాటతలపెట్టినప్పుడామె వినుకోకుంటూ అవతలకిపోతూండేది భర్తజాన్, ఎప్పుడువచ్చునాఅని ఎదురుచూస్తూ. ఇంతలోజాన్, స్నేహితుడు వచ్చుచున్నాడని వార్త యామెకు తెలిపెను. ఆమె మెంతో ఆనందంతో బొంగాయి 'స్నేహితునిచూడాలని' తండ్రితోజెప్పివెళ్లెను. చూడగనేయామె కండ్లుమూసుకొన్నది. అవింత దృశ్యమేది? ఆసుకుమారనారీరత్న మేల కండ్లు మూసుకొనెను! ఆదృశ్యమేమి, యంత భయానకమా? ఏపురుషుని, తనప్రాణసమానునిగానెంచి, తన్నుద్ధరించునను గంపెడాసతోనుండెనో యాతడు వేరొకపాశ్చాత్యస్త్రీని వెంటబెట్టికొని స్టేషనులోనికివచ్చెను. జాన్. విమలను గాంచెను. చూచి మాటాడలేదు

134

దుష్యంతుడుదుర్వాసునిశాపమునకులోనై యెట్లు శకుంతలను మఱచెనో యట్లే జాను పాశ్చాత్య స్త్రీవ్యామోహమనెడు శాపమున దగుల్కొని యామెను మఱచిపోయిముందుకు సాగిపోయెను. సహజముగ పౌరుషముగలదాటచే అవమానము భరింపలేక వెంటనే మఱలిపోయెను.

... ... ...

4

మఱునాడు పేపర్లలో పెద్దపెద్ద యక్షరాలతో పడింది ఆమె మరణవార్త. దానితో చనిపోవునపుడామె వ్రాసినలేఖ. అందామె తుదివాక్యము పాశ్చాత్యనాగరికతవలన మోహాంధయై తలిదండ్రులకయిష్టమౌ మతాంతరవివాహమును గావించుకొన్నందులకందినఫలంబిది యనుచూ ఒకహెచ్చరికవాక్యము చివరవ్రాసెను. 'నాసోదరీమణులు నావలెనేగాక నాసోదరి సుశీలవలెసుగుణసంపన్నులై తలిదండ్రులయాజ్ఞకు బద్ధులైసుఖంచెదరుగాక. పాశ్చాత్యవిద్యయే నన్ను పాడుచేసెనని తలంచక మాసుశీల పాశ్చాత్యవిద్య నవలంబించియు యెట్లు వర్తించినదో గమనించెదరుగాక.'

చూచితిరా ఏకగర్భజనితులైన సుశీల,విమలలందెంత వ్యత్యాసమున్నదో.

## బాలభాషితములు

(ఈక్రిందంప్రచురించిన "ఆశీస్సు; నారాక; సవతిప్రేమ" అనునవి బాలభాషితములు. ఈచిరంజీవులు మానెరజాణపత్రికయందభిమానమువహించి, వచ్చీరాని ముద్దుపలుకులతో నానందరసమువర్షించినారు. శ్రీకృష్ణభగవానుడు ద్వారకయందుండగ హైందవ మహానటుడు భరతాచార్యుడు నాటకప్రదర్శనంబొనర్చెను. బహుమానముల నొందుసమయమున చూడవచ్చిన పిల్లవాండ్రు కౌపీనముల మూటగట్టి స్టేజిమీదకు విసరినారు. భరతాచార్యుడాకౌపీనములగ్రహించి అన్నిటికంటె విలువవీటికేనన్నాడు. గాన ఈబాలురప్రోత్సాహము మాకు కడుసంతసంబొసగూర్చుచున్నది.)

## సవతిప్రేమ.

చి॥ నందూరి మార్తాండ చలపతిరావు. (10 సం॥ బాలుడు)

ఒకానొకయూరిలో ఒకగృహస్థు కాపురము చేయుచుండెను. ఆయనకు ఒకకూతురు కొడుకు యిద్దరు సంతానముండిరి. వీరిద్దరితల్లి చనిపోయినది. ఆయనకొంతకాలమునకు మరల వివాహముచేసుకొనెను. ఈసవతితల్లి ఈపిల్లలను చాలవిధములుగ బాధపెట్టుచుండెడిది. కొంతకాలమునకు ఆసవతికి యొకకుమారుడుపుట్టెను. ఈకుమారుడు పెరిగి 8 సంవత్సరముల ఈడుగల బాలుడయ్యెను. ఈసవతిమీద భర్తకు చాల ప్రేమ. ఎందుచేతననగా రెండవవివాహమగుటచే ప్రేమయెక్కువ. అప్పుడప్పుడు [illegible]కూడ తన కుమారునిపేర వ్రాయుమనుచుండెడిది. ఈ